# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 15-01-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. పసుపు ఉత్పత్తిలో భారత్ ను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేశామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు.
2. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో కొనసాగిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.
3. తెలంగాణా రాష్ట్ర హై కోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్ పాల్‌ను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు.
4. పాడి పరిశ్రమ అభివృద్ధితోపాటు రైతులను ప్రోత్సహించేందుకు మినీ గోకులం పథకం పునరుద్ధరించినట్టు ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖమంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.
5. ఈరోజు కనుమ పండుగను తెలుగు ప్రజలు సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్నారు.

==========================

పసుపు ఉత్పత్తిలో భారత్‌ను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేశామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డును దృశ్య మాధ్యమం ద్వారా కేంద్ర మంత్రి నిన్న ప్రారంభించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ .. 15 సెకన్లు

కాగా జాతీయ పసుపు బోర్డు పసుపు ఉత్పత్తిలో నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని ఆశిస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ బోర్డు పసుపు ఉత్పత్తిని పెంపొందిస్తుందని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. కష్టపడి పని చేస్తున్న పసుపు రైతులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని, వినియోగదారులకు కూడా దీని వల్ల ప్రయోజనం చేకూరుతుందని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

-------------------------

ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

నాయుడు తెలిపారు. తిరుపతి జిల్లాలోని నారావారిపల్లిలో నిన్న జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని.. 6 వేల 7 వందల కోట్ల రూపాయలను సంక్రాంతి సందర్భంగా విడుదల చేశామని అన్నారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు రహదారులు వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఇకపై కలెక్టర్ కార్యాలయాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా దాదాపు 150 సేవలకు ఆన్ లైన్ సదుపాయం కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేస్తూ...

...వాయిస్...36 సెకన్లు

---------------------------

తెలంగాణా రాష్ట్ర హై కోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్ పాల్ ను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గత రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన హై కోర్టు సీనియర్ న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే బాంబే హై కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు.

---------------------------

పాడి పరిశ్రమ అభివృద్ధితోపాటు రైతులను ప్రోత్సహించేందుకు 'మినీ గోకులం' పథకం పునరుద్ధరించినట్టు ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం ఆగర్రులో 75 లక్షల రూపాయలతో నిర్మించిన రహదారులు, గోకులం షెడ్డు ను మంత్రి నిన్న ప్రారంభించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ బకాయిలను విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ ఆసుపత్రులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన 500 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని మంత్రి పేర్కొంటూ.

..వాయిస్...30 సెకన్లు

---------------------------

సంక్రాంతి పండుగలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల ప్రజలు ఈరోజు కనుమ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. జీవన స్రవంతిలో ప్రకృతి, పశువులు మనకు అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలియజేయడమే కనుమ పండుగ నిర్వహణలోనీ ముఖ్యోద్దేశం. పొలం పనులు పూర్తయి .... పండించిన పంటలు ఇళ్లకు వచ్చిన సందర్భంగా ఏడాది పొడవునా ఈ మహా క్రతువులో సహాయం అందించిన పశువులను రైతులు పూజిస్తారు. అంతే కాకుండా....ఇళ్లకు ధాన్యపు కంకులను కట్టి పక్షులను కూడా ఆదరించడం సాంప్రదాయంగా వస్తోంది. కాగా .... ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న సంక్రాంతి సంబరాలపై మరిన్ని విశేషాలను మా ప్రతినిధి సత్యనారాయణ అందిస్తారు.

..వాయిస్... 50 సెకన్లు

---------------------------

సంక్రాంతి పండుగ వేళ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ శిఖాగోయల్ సూచించారు. సైబర్ నేరగాళ్లు పండుగ డిస్కౌంట్లు, నకిలీ వెబ్‌సైట్ల ద్వారా భారీ తగ్గింపు ధరలు చూపించి మోసం చేస్తారని తెలిపారు. గిఫ్ట్ కార్డు మోసాలు, చెల్లింపుల కోసం నకిలీ యాప్‌లు, క్యూఆర్

కోడ్‌లు ఉపయోగిస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా, వాట్సప్ మోసాలు పెరుగుతున్నాయని.. అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రయాణ టికెట్లు, గిఫ్టులు వంటివి అధికారిక వెబ్ సైట్‌ల ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం బాధితులు వెంటనే 1930కి కాల్ చేయాలని లేదా cybercrime.gov.inలో రిపోర్ట్ చేయాలని శిఖా గోయల్ వెల్లడించారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 118వ సంచిక ఈనెల 19వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది.“మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు, సలహాలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 17వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభ్ 2025లో గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద 3.5 కోట్ల మందికి పైగా భక్తులు మొదటి అమృత స్నాన్ ఆచరించారు. స్నానాల తర్వాత భక్తులు ఘాట్ల వద్ద పూజలు చేసి ప్రార్థనలు చేస్తున్నారు. సాంప్రదాయాన్ని పాటిస్తూ.. పండుగ పవిత్రతను మరింత పెంచే దాన ధర్మాలలో కూడా పాల్గొంటున్నారు.

=======================